ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 04.06.2024                                        సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల్లో మూడవ సారి గెలుపుపై దృష్టిపెట్టిన ఎన్.డీ.ఏ కు ఇండీ కూటమీ నుంచి తీవ్ర పోటీ ఎదురౌతుంది. 543 స్థానాల్లో ఇంతవరకు ఎన్.డీ.ఏ కూటమీ 291, ఇండీ కూటమీ 234 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి.
2. తెలంగాణలోని 17లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ చెరీ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, హైదరాబాద్ లో మజ్లీస్ పార్టీ ముందంజలో ఉంది.
3. ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమీ ఆధిక్యం కొనసాగిస్తోంది.
4. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యతలో ఉన్నారు.

-----------

**COUNTING:**

లోక్‌సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ పై దృష్టి పెట్టిన  NDA మెజారిటి స్థానాల్లో ఆధిక్యతలో ఉన్నప్పటికి, ప్రతిపక్ష ఇండి కూటమి నుంచి గట్టి పోటీ ఎదుర్కోంటోంది. 350 నుంచి 400 స్థానాలను ఆశించిన  NDA ఇంత వరకు 2    91 స్థానాల్లో ఆధీక్యతలో ఉంది. అటు ఇండి కూటమి అంచనాలను మించి 234 స్థానాల్లో ఆధిక్యత ప్రదర్శిస్తోంది. కాగా, 28 రాష్ట్రాల్లో ఇండి కూటమి ఆధిక్యంలో ఉన్నట్లు వార్తలందుతున్నాయి. ఇతర పార్టీలు 19 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి.

NSD

**లీడ్ తెలంగాణ**

లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు చురుగ్గా సాగుతుంది. తెలంగాణలోని 17 స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ చెరి 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, హైదరాబాద్ స్థానాన్ని నిలబెట్టుకునే దిశగా మజ్లిస్ పార్టీ ఆధిక్యతను ప్రదర్శిస్తోంది. పెద్దపల్లి, జహీరాబాద్, నాగర్ కర్నూల్, నల్గొండ, భువనగిరి, వరంగల్, మహబూబాద్, ఖమ్మం నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఆధిక్యతలో ఉన్నారు. కాగా, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవేళ్ళ, మహబూబ్ నగర్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ముందజలో ఉన్నారు. ఉపఎన్నిక జరిగిన కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యతలో ఉన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సరళి ఫలితాలపై మా హైదరాబాద్ ప్రతినిధి ఎం.ఎస్ లక్ష్మి అందిస్తున్న వివరాలు..........

......వాయిస్ కాస్ట్........

-----------

**సికింద్రాబాద్ ఇంట్రో**

సికింద్రాబాద్ నియోజకవర్గంలో 8వ రౌండ్ లెక్కింపు పూర్తయ్యేసరికి బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి 28 వేల 672 ఓట్ల ఆధికతలో ఉన్నారు. మా ప్రతినిధి నాగేంద్రబాబు అందిస్తున్న వివరాలు.....

-----------

**మల్కాజిగిరి ఇంట్రో....**

మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఘనవిజయం నమోదుచేయనున్నారు. మొదటి నుంచి ఆధిక్యంలో ఉన్న ఈటల రాజేందర్ ఇంతవరకు 2 లక్షల పైచిలుకు ఆధిక్యత సాధించారు. మా ప్రతినిధి ఎం.వీ.ఆర్ శర్మ అందిస్తున్న వివరాలు.....

(పీటీసీ)

-----------

**ఖమ్మం ఇంట్రో**

ఖమ్మం నియోజకవర్గంలో 16 రౌండ్ల లెక్కింపు పూర్తయింది. కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ రెడ్డి సమీప బీఆర్.ఎస్ ప్రత్యర్థి నామానాగేశ్వర్ రావుపై 2 లక్షల 90వేల ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మా విలేకరి ఫణికుమార్ అందిస్తున్న వివరాలు......

(పీటీసీ)

-----------

**కరీంనగర్ ఇంట్రో....**

కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ఆధిక్యంలో ఉన్నారు. మా ప్రతినిధి సంపత్ అందిస్తున్న వివరాలు........

.......బైట్.......

(పీటీసీ)

-----------

**నల్గొండ ఇంట్రో.....**

నల్గొండలో కాంగ్రెస్ అభ్యర్థి కె.రఘువీరా రెడ్డి 3 లక్షల 55 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మా విలేకరి రామకృష్ణ అందిస్తున్న వివరాలు.......

(పీటీసీ)

-----------

**కంటోన్మెంట్**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేశ్ తమ సమీప ప్రత్యర్థి బీఆర్ ఎస్ అభ్యర్థికి చెందిన నివేదితపై 8,785 ఓట్ల ఆధిక్యతలో ఉన్నారు. కాగా, బీజేపీ అభ్యర్థి మూడవ స్థానంలో ఉన్నారు.

(పీటీసీ – హైదరాబాద్)

-----------

**ఆదిలాబాద్**

ఆదిలాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి జి.నగేష్, సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి ఆత్రం సుగుణపై 55 వేల 394కుపైగా ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.

(పీటీసీ)

-----------

**చేవెళ్ల**

చేవెళ్ళ నియోజకవర్గంలో 6వ రౌండ్ ముగిసే సమయానికి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి 78 వేల 776 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.

(పీటీసీ)

-----------

**జహీరాబాద్**

జహీరాబాద్ లో 9 రౌండ్లు పూర్తయ్యేసరికి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్, సమీప బీజేపీ ప్రత్యర్థి బి.బీ పాటిల్ పై దాదాపు 18 వేల ఓట్ల ఆధిక్యతతో ఉన్నారు.

(పీటీసీ)

-----------

**మెదక్**

మెదక్ లోక్ సభ నియోజకవర్గంలో 6వ రౌండ్ పూర్తయ్యేసరికి బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు, సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి నీలం మధుపై 6వేల 589 ఓట్ల ఆధిక్యతలో ఉన్నారు.

(పీటీసీ)

-----------

**భువనగిరి**

భువనగిరి లోక్ సభ నియోజకవర్గంలో 14వ రౌండ్ పూర్తయ్యేసరికి కాంగ్రెస్ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి తమ సమీప బీజేపీ ప్రత్యర్థి గూర నర్సయ్య గౌడ్ పై 87వేలకు పైగా ఓట్ల ఆధిక్యతలో ఉన్నారు.

(పీటీసీ)

**వరంగల్**

వరంగల్ నియోజకవర్గంలో 9వ రౌండ్ పూర్తయ్యేసరికి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య తన సమీప బీజేపీ ప్రత్యర్థి ఆరూరి రమేష్ పై లక్ష పై ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.
(పీటీసీ)

**ఆంధ్రప్రదేశ్**

ఆంధ్రప్రదేశ్ లో 25 లోక్ సభ స్థానాలకు టిడిపి, జనసేన, బిజెపి కూటమి 21 స్థానాల్లో ఉండగా, మిగిలిన నాలుగు చోట్ల వైసిపి ఆధిక్యంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార వైసిపి అధికార పార్టీ ఘోర ఓటమి దిశలో పయనిస్తోంది. 175 స్థానాలకు గాను 158 స్థానాల్లో కూటమి దూసుకుపోతోంది. వైసిపి ఆధిక్యత 17 స్థానాలకే పరిమితమైంది.

**వైసీపీ – మూడు రాజధానులు**

ఆంధ్రప్రదేశ్ లో మూడు రాజధానుల అంశాన్ని తెలరపైకి తెచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మూడు ప్రాంతాల్లోనూ ఎదురుదెబ్బ తగిలింది. అమరావతిని రాజధానిగా కాదని న్యాయ రాజధాని కర్నూలు, శాసన రాజధానిగా అమరావతి, కార్యనిర్వాహక రాజధానిగా విశాఖను ప్రకటించిన వైసీపీ మూడు చోట్ల ఆధిక్యత సాధించలేకపోయింది. టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి వైపే ప్రజలు మొగ్గుచూపారు.
(డెస్క్)